## సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



8 లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 18 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 19




# ఆశలపై నీళ్లు...!

- కరిగి పోతున్న డాలర్ డ్రీమ్స్
- అమెరికా ఆంక్షలపై తల్లిదండ్రుల్లో ఆందోళన
- పల్లెల్లో అమెరికా ఆశల పై నీళ్లు
- ఉమ్మడి జిల్లా వాసుల్లో కలవరం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: అగ్ర రాజ్యం అమెరికా వెళ్లాలన్న విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలపై ట్రంప్ సర్కార్ నీళ్ల చల్లుతుంది. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అమెరికా వెళ్లాలని ప్రతి ఒక్కరూ లక్ష్యంగా పెట్టుకుని చదువు తుంటారు. ఉన్నత చదువుల కోసం వెళ్లి అక్కడే ఉద్యోగాల కోసం ప్రయత్నించి స్థిర పడాలని ఆశ పడతారు. అయితే ప్రస్తుతం అలాంటి వారి మనసుల్లో అలజడి మొదలైంది. దీని కంతటికి కారణం అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ ఇతర దేశాల నుంచి ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వచ్చే వారికి అమెరికా ప్రవేశం విషయంలో పలు నిబంధనలు విధించనుండటమే. ఇదే అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ మీడియాలోనూ వార్తలు వస్తుండటం తో ఉమ్మడి జిల్లా వాసుల్లోనూ కలవరం మొదలైంది. బీఈ, బీటెక్ లాంటి చదువులు చదివి పోస్ట్

మిగతా 2లో..

---

## నేషనల్ హెరాల్ కేసు
## రాజకీయ ప్రతీకారమే!

కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతుంది

నేషనల్ హెరాల్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్లో పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎమ్మెల్యే నాయిని, ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2 లో



## వైద్యుల నిర్లక్ష్యం..
# పసికందు మృతి

పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత

ఆందోళన చేపట్టిన బాధితులు

మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలు

2 లో



## బీఆర్ఎస్ పార్టీకి కార్య కర్తలకు కడియం శ్రీహరి నమ్మక ద్రోహం చేశాడు

తెలంగాణ ఉద్యమంలో లేడు కాబట్టి కడియంపై కేసులు లేవు

800 కోట్ల అభివృద్ధి అనేది ఆయన డొల్ల తనానికి నిదర్శనం

27 న జరిగే రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య



4 లో

# ఆశ లపై నీళ్లు...!

మొదటి పేజీ తరువాయి..

గ్రాడ్యుయేషన్ లో ఎమ్మెస్ లాంటి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లేందుకు చాలా మంది విద్యార్థులు, యువత ఆసక్తి కనబర్చుతుంటారు. కాగా అక్కడికి వెళ్లిన వారు తమ చదువులు పూర్తయిన తరువాత మూడేళ్ల పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వెతుక్కునేందుకు ఇది వరకు అవకాశం ఉండేది. అలాంటి అవకాశాన్ని రద్దు చేసేందుకు ట్రంప్ సర్కార్ బిల్లు ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతుంది. దీంతో ఇప్పటికే అమెరికా వెళ్లి ఎంఎస్ చేయాలనుకునే విద్యార్థులు ట్రంప్ అంక్షలతో ఇబ్బంది పడే పరిస్థితులు వచ్చాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పార్ట్ టైం జాబ్ చేస్తూ ఎంఎస్ చదవాలనే వారికి ఇక ఎంత మాత్రం అవకాశం ఇ చ్చేది లేదని స్పష్టం చేస్తుంది. దీంతో ఉమ్మడి జిల్లా నుండి వెళ్లి న చాలా మంది విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## కరిగి పోతున్న...

అమెరికా అంక్షల పైఉమ్మడి జిల్లా వాసులు కలవరం పడుతున్నారు. వందలాది మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడే ఉపాధి అవకాశాలు వెతుక్కునే పని లో ఉన్నారు. అలాంటి వారందరిలోనూ ప్రస్తుత పరిస్థితుల్లో కలవరం మొదలైంది. ప్రస్తుతం ఉన్న ఓపిటీ రద్దు అంశాన్ని అమెరికా కాంగ్రెస్ సభలో ప్రవేశ పెట్టి బిల్లును ఆమోదింప చేసే ప్రయత్నంలో అధ్యక్షులు డోనాల్ ట్రంప్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం తో ఉమ్మడి జిల్లా వాసుల్లోనూ కలవరం మొదలైంది. ఇప్పటికే అక్కడ విద్యానభ్యసిస్తున్న పలువురు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నత విద్యా కోసం అమెరికా వెళ్లే విద్యార్థులు పీజీ అనంతరం ఓపిటి పేరిట మూడేళ్ల పాటు అక్కడే ఉండి ఈ వ్యవధిలోనే ఉపాధి అవకాశాలను వెతుక్కుని అక్కడే స్థిర పడేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ బిల్లు అమోదమైతే ఇలాంటి వారు భారత దేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. ఇక వీసా నిబంధనలు కూడా కఠినతరం చేయడంతో అమెరికా ఆశలు నెరవేరేలా లేవని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్ లో హెచ్ 1 బి వీసాలు రావడం కూడా కష్టంగా మారుతుండనే భావన వ్యక్తమవుతుంది. మరో వైపు ఇండియాలో ఏఐ లో అవకాశాలు భారీగాఉండబోతున్నాయన్న సంకేతాలు విద్యార్థులకు ఊరట కలిగిస్తున్నా యి. అయినా అమెరికా వెళ్లాలన్న మధ్య తరగతి కుటుంబాల్లోని విద్యార్థుల కలల నెరవేరేలా కనిపించడం లేదు.

# నేషనల్ హెరాల్ కేసు రాజకీయ ప్రతీకారమే!

హనుమకొండ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సూర్య: నేషనల్ హెరాల్ కేసు రాజకీయ ప్రతికారమేనని కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని రాజకీయ ప్రతీకారానికి దిగుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్ లో నేషనల్ హెరాల్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని ఆరోపించారు. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని పేర్కొన్నారు.ఈ చర్య ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్






ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహాల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు, సంగీత్. దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝాన్సి, తదితరులు పాల్గొన్నారు.

యాట అర్చన పురిటి నొప్పులతో బాధపడుతూ గత మూడు రోజుల క్రితం

# వైద్యుల నిర్లక్ష్యం.. పసికందు మృతి

పాలకుర్తి ఏప్రిల్ 17మేజర్ న్యూస్ (సూర్య): వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది మండలంలో లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన యాట అర్చన పురిటింపులతో బాధపడుతూ గత మూడు రోజుల క్రితం జనగామలో గల ఎం సి హెచ్ కు వెళ్లడంతో మూడు రోజులు సమయం పడుతుందని వైద్యులు తెలిపారన్నారు. జనగామ నుండి పాలకుర్తి కి చేరుకున్న అర్చనకు పురిటి నొప్పులు రావడంతో పాలకుర్తి మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం స్థానిక వైద్యులు పరిస్థితి కోసం చేర్పించుకున్నారని బాధితులు తెలిపారు పూర్తిస్థాయిలో పురిటినపుడు రావడంతో బాధితులు ఆందోళనకు గురయ్యారు. ప్రసూతి పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం చేయడంతో జనగామలో గల ఎంసీఎచ్ కు తరలించామని కోరినప్పటికీ స్థానిక వైద్య సిబ్బంది స్పందించలేదని తెలిపారు. పురిటిలోనే పసికందు మృతి చెందడంతో అర్చన ప్రాణాలను కాపాడుకునేందుకు అర్చన బంధువులు మండల కేంద్రంలో గల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పురిటిలోనే పసికందు మృతి చెందిందన్న సమాచారాన్ని తెలుసుకున్న బాధితులు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులకు బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల నాయకులు పసునూరి నవీన్, పుస్కూరి శ్రీనివాసరావు, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, పబ్బ సంతోష్, గుమ్మడి రాజుల సాంబయ్య లతో పాటు పలువురు మద్దతు తెలిపారు. బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, చింతరాజు, రామ్ చరణ్ లు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు గురువారం జనగామ జిల్లా డిఎంహెచ్వో మల్లికార్జున్ రావు కలిశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు అన్నారు. డిఎంహెచ్వో మల్లికార్జునరావు మాట్లాడుతూ జనగామ జిల్లా కలెక్టర్ ఈ సంఘటనకు సంబంధించి విచారణకు పంపారని తెలిపారు. విచారణ చేపట్టిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైద్యులు

బాలుడు మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి చనిపోయిన బాలుడు కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ బాలుడు మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చనిపోయిన బాలుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మరియు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అర్చన కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ హాస్పిటల్ ముందు బీఎస్పీ వారితో కలిసి ధర్నా చేసి అనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డిఎంహెచ్వో గారి దృష్టికి జరిగిన సంఘటన విషయాన్ని గతంలో జరిగిన సంఘటనలన్నీ కూడా వారికి వివరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ సంఘటనపై నలుగురితో కూడిన బృందం ఎంక్వైరీ చేసి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ మంగళవారం మొదటి కాన్పు డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన గర్భిణీ





ఆస్పత్రిలో చేరాగా. వైద్యుల నిర్లక్ష్యంతో కడుపులోనే బాలుడు మృతి చెందారని విషయం చాలా బాధాకరమని వారన్నారు. గతంలో హాస్పిటల్లో ఇలాంటి సంఘటనలు జరిగాయని పాలకులు మారిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు జరగడం వారి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. గర్భిణీ వైద్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం చేయడంతో జనగామలో గల ఎంసీఏ తరలించాలని వారి కుటుంబ సభ్యులు కోరినప్పటికీ స్థానిక వైద్య సిబ్బంది స్పందించలేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో ఆసుపత్రికి ప్రజలు రావాలంటేనే జంకుతున్నారని ప్రజల్లో భయోందాలను పోవాలంటే బాలుని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటానని మిగతా సిబ్బంది భయంతో వైద్యం అందిస్తారని అన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు పునర్వృతం కాకుండా చూడాలని ఇలాంటి ఘటనలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల పార్టీ నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, భానోతు మహేందర్ నాయక్, లాకావత్ సురేష్ నాయక్ మరియు సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, భాష బోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చుట్టం...భూ భారతి చట్టం

భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం

రాష్ట్రంలో మొదటగా నాలుగు పైలట్ మండలాల ఎంపిక

జూన్ 2 నుండి ప్రతి గ్రామంలో భూ సర్వే...రెవెన్యూ సదస్సులు

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి తో రైతులకు కొత్త సమస్యలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



గీసుగొండ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య): రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం కొనయమాకుల గ్రామంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. కోలాట నృత్యాలు ఆటపాటలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కలెక్టర్ సత్య శారదకు అధికారులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని,తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు పైలెట్ మండలాలు ఎంపిక చేసి అక్కడ ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కరించే విధంగా పనిచేస్తుందని తెలిపారు.ఆతరువాత జిల్లాకు ఒక పైలెట్ మండలం ఎంపిక చేసి పూర్తిస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించి,జూన్ 2 నుండి ప్రతి గ్రామంలో భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహించి 100% రైతుల సమస్యలు పరిరిష్కరిస్తామని అన్నారు. చట్టంలో లేని కొత్త సమస్యలు ఎదురైతే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.గత ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో ధరణి తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేసిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ లో తీసుకొచ్చిన ధరణితో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని,కొత్త సమస్యలు వచ్చాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి ఉంటుందని,హక్కుల రికార్డులో తప్పుల సవరణ అవకాశం,రిజిస్ట్రేషన్, మ్యూటేషన్,భూముల సర్వే,మ్యాప్ తయారీ,సాదా బైనమా దరఖాస్తు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.జూన్ 2 నుండి ఈ ప్రకియ మొదలవుతుందని తెలిపారు.అనంతరం భూభారతి చట్టంలో ఉన్న పలు అంశాలు,విధి విధానాలను కలెక్టర్ చదివి వినిపించారు.కాగా మండలంలో రైతులు వజ్రరాజు,గోదాసి చిన్న భూ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వరంగల్ డిపిఆర్ఓ ప్రేమలత,గీసుకొండ తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి,మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు,రైతులు పాల్గొన్నారు.





## మొగిలిచర్ల లో గావ్ చలో.. బస్తి ఛలో

ఏకవీర ఆలయంలో స్వచ్ భారత్ నిర్వహించిన బీజేపీ శ్రేణులు



గీసుగొండ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మొగిలిచర్ల గ్రామంలోని కాకతీయులు నిర్మించిన పురాతన కట్టడం ఏకవీర దేవాలయం, పరిసర ప్రాంతాల్లో స్వచ్ భారత్ నిర్వహించినట్లు బీజేపీ 15వ డివిజన్ అధ్యక్షులు లాదెళ్ల ప్రభాకర్ తెలిపారు.గత 11 సంవత్సరాలుగా మోడీ చేసిన సంస్కరణలు,సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ బిల్ల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్,జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆడెపు రమేష్,జిల్లా సీనియర్ నాయకులు రఘుపతి,లెంకపల్లి స్వామి, రచమళ్ళ వీరస్వామి,మల్లికార్జున్, గబ్బేటి శ్రీనివాస్,బండారి కుమారస్వామి, పాలకుర్తి రాజేష్ గౌడ్,పిల్లల రవీందర్ గౌడ్,గుండబోయిన రంజిత్,జెల్ల నాగరాజు, కందుల రవివర్మ,నేరెడ్ల రాములు,బందెల రేణుక,మంద కోర్నెలు, నమతాబాజీ,రామకృష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సు

కాటారం, ఏప్రిల్ 17, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న భూ భారతి న్యూ ఆర్ ఓ ఆర్ 2025 చట్టంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కాటారం తహసిల్దార్ నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం



కన్నాయిగూడెం, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య ): భావి భారత పౌరులైన చిన్నారులకు ద్రుష్టి లోపం, అందత్వం రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్ బి ఎస్ కే డాక్టర్. నరహరి అన్నారు. గురువారం రోజున కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం, గూర్రేవుల గ్రామా ల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య (చిట్టి కళ్ళకు రక్షణ)కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో 0నుండి 6సంవత్సరాల వయసు గల వారికి కంటి పరీక్షలు డాక్టర్ నరహరి మరియు డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో పిల్లల శారీరక మానసిక ఆరోగ్య పరిస్థితి గురించి పిల్లల తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు.పిల్లల, ఎత్తు బరువులు మరియు జబ్బా కొలతలు పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తల్లిదండ్రులతో మాట్లాడి వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పుష్పవతి, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ నరహరి, మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పసికందు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చన-బిక్షపతి దంపతులు ప్రభుత్వ ఆరోగ్య ఆస్పత్రికి డెలివరీ కోసం రాగా డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పసికందు మృతి చెందడంతో పసికందు కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పరుశరాములు, గూడ దామోదర్, బిఆర్ఎస్ మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు



కన్నాయిగూడెం, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున ఆప్తమాలజీ విభాగంలో 50 ఏళ్ల పై బడిన వారికి ఉచిత కంటి పరీక్షలు చేసి కంటిలో ఏర్పడే కంటి శుక్లాలు గురించి వారికి వివరించి,వయసు పెరిగే కొద్దీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు పారామెడికల్ ఆప్తాలమిక్ ఆఫీసర్ తిరుపతిరావు వివరించారు. వారి ఆధ్వర్యంలో 50 ఏళ్ల పైబడిన వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వారికి బీపీ మరియు షుగర్ పరీక్షించి,క్యాటరేట్ సర్జరీకి అవసరమైన వారిని ములుగు డిస్ట్రిక్ట్ హాస్పిటల్ కి 23 మందిని రిఫర్ చేయడం జరిగినది.వారికి ప్రభుత్వం తరపున ఉచిత కంటి ఆపరేషన్ సోమవారం రోజున చేయించబడునని వైద్యాధికారి అభినవ్ తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం



పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక

భూ భారతి చట్టంలో రెండంచెల

అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు

భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమములో

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




తాడ్వాయి ఏప్రిల్17మేజర్ న్యూస్ సూర్య : భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు.ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలి...అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని,నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి,ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని,దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ,నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జీ సురేష్ బాబు , ఎంపిడిఓ సుమన వాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి దేవేందర్ ముదిరాజ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చా పటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య,మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దోర, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ వివిధ వర్గాల ప్రజలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూజలు



గణపురం రూరల్,17 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలకు కడియం శ్రీహరి నమ్మక ద్రోహం చేశాడు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 17,మేజర్ న్యూస్(సూర్య):బీఆర్ఎస్ కార్యకర్తల కృషితో ఎమ్మెల్యేగా గెలిచి పార్టీకి ద్రోహం చేసి తన బిడ్డ రాజకీయ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు.ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయడానికి స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని అనిక ఫంక్షన్ హాలులో బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన క్లస్టర్, మండల సన్నాహక సమావేశానికి జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2004 నుంచి 2024 వరకు కడియం శ్రీహరి పేరుపై ఒక్క శిలాఫలకం చూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని అన్నారు. జీఎమ్మెల్యే ,మంత్రిగా పని చేసిన కడియం బూతులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. దేవాదులలో రాయి పడ్డది తప్ప తట్టెడు మట్టి తీయలేదని అలాంటప్పుడు ఆయన దేవాదుల సృష్టికర్త ఎలా అవుతాడని కడియం ది నోరా తాటిమట్టా అని ఎద్దేవా చేశారు.2004 మంచి 2024 వరకు ఎమ్మెల్యే గా లేని కడియం స్టేషన్ ఘనపూర్ లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు తేలేదని దుయ్యబట్టారు దేవాదుల ద్వారా 40 వేల ఎకరాలకు నీళ్లిచ్చింది కాంగ్రెస్ ఐతే 5 లక్షల ఎకరాలకు పైగా సాగు నీరిచ్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు.కడియం శ్రీహరి పంపు హౌస్ దగ్గర కెళ్తే కనీసం మోటారు పంపులు కూడా సహకరించలేదని వ్యంగ్యంగా మాట్లాడారు.ఎవరి పుణ్యం వళ్లనో తాను యూనివర్శిటీ పెట్టలేదని తన కష్టార్జితమని అన్నారు.800 కోట్ల అభివృద్ధి అనేది కడియం డొల్లతనానికి నిదర్శనమన్నారు.ఇవ్వాళ 30 శాతం పంటలు ఎండింది వాస్తవం కాదాఅని ప్రశ్నించారు. దేవాదుల ద్వారా నీళ్లిచ్చిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు.నకడియందేవునూర్ కు రా నీ బినామీలు, నీ ఆంధ్రా అల్లుడి బినామీల పేరు మీద ఉన్న భూములు చూపిస్తానని సవాల్ విసిరారు.బినామీల పేరుతో కాంట్రాక్ట్ పనులు చేస్తుంది నువ్వు, నీ అల్లుడు కాదా అని మండిపడ్డారు.అనేక మందిని కొట్టించి, ఎన్కౌంటర్లు చేసిన చరిత్ర కడియందనికడియం శ్రీహరి అనే గుంటానక్కకు మరిన్ని గుంటనక్కలు తొడయ్యాయని విమర్శించారు.తెలంగాణఉద్యమంలో లేడు కాబట్టి కడియం



పై కేసులు లేవని బీఆర్ ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచిన కడియంకు నీతి నిజాయితీ ఉంటే రాజీనామా చేసి వచ్చి కాంగ్రెస్ తరపున గెలవాలనిసవాల్ విసిరారు. రాజీనామా చేసేంత వరకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు ఆయనపై మాట్లాడే హక్కు ఉందన్నారు.డాక్టర్ రాజయ్య మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం త్యాగాలకు పుట్టినిల్లని ఆనాడు 2004 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతూనే ఉందని ప్రతిసారి గులాబీ జెండాకు వెన్నుదన్నుగా ఈ నియోజకవర్గం నిలబడిందన్నారు..ఇప్పుడు కూడా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి సుమారుగా3000 మందికి తగ్గకుండా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాబోవు రోజుల్లో కార్యకర్తకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని తాను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి,మాజీ సర్పంచ్ తాటికొండ రాజయ్య, అనుమాల మల్లేశం,మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగెల రాజు, మాజీ ఉపసర్పంచ్ పొన్నం రంజిత్ గౌడ్,జిల్లా నాయకులు ఇనుగాల నర్సింహ రెడ్డి,బంగ్లా శ్రీనివాస్,కుంభం కుమార స్వామి, కనకం గణేష్,లకావత్ చిరంజీవి, ఒగ్గు రాజు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్,మండలాధ్యక్షుడు గుండె మల్లేష్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

### నూతన చట్టం రైతుల పాలిట వరం

### ఎన్నో అధ్యయనాల అనంతరమే చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

### రైతుల అవగాహనకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్



గణపురం రూరల్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతుల భూములకు పట్టాలు, భూమి హక్కులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు శాశ్వత పరి ష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ వివాదాల పరిష్కా రానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని తెస్తామని తెలిపిన విధంగా వివిధ రాష్ట్రాల్లో అధ్యయం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజ మాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందు పరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చ ట్టాన్ని తెచ్చినట్లు వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులు బాటు కల్పించే భూ భారతి చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిందని, మే నెల నుండి మన జిల్లాలో కూడా ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని చట్టంలో జత చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా వచ్చిన హక్కులు వంద సంవత్సరాలు అయినా ఎవరూ మార్చడానికి ఆవకాశం లేకుండా పటిష్టంగా తయారు చేసిన ట్లు ఆయన వివరించారు. భూపాలపల్లి జిల్లాలో 10,900 ఎకరాలకు పట్టాలు లేక రైతులు ఇబ్బందులు పడు తున్నా రని ఈ చట్టం ద్వారా వారందరి సమస్య తీరుతుందని ఆయన తెలి పారు. ధరణి ద్వారా దళారులు భూములను అన్యాక్రాంతం చేశారని పేర్కొ న్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు అనుకూ లమైనటువంటి చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులకు అండదండలు ఉండే విధంగా అవి నీతి రహిత చట్టాన్ని తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిచ్చి బ్యాంకు రుణాలు, భూ హక్కులు కల్పిస్తామని స్పష్టంచేశారు. 12 సంవత్సరాలు రికార్డుల ఆధారంగా చుట్టుప క్క రైతులను విచారించి పట్టా రైతు బీమా కల్పిస్తామని చెప్పారు. దళారీలకు, పైరవీకారులకు అవకాశం లేకుండా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొ న్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ నూతన చట్టాన్ని తీసుకొ చ్చినట్లు ఆయన వివరించారు. మనందరం రైతు బిడ్డలమని రైతు కుటుంబా లనుంచి వచ్చిన వాళ్ళమేనని, రైతే దేశానికి వెన్ను ముఖ అని మనందరం రైతులకి అండగా నిలిచి వాళ్లకు న్యాయం చేద్దామని సూచించారు.ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, సింగిల్ రెండో చైర్మన్లు కుమార్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.







## బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్ ,ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, పట్టణంలో గల బతుకమ్మ కుంటను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరిక రాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభిం చిన పనులను వేగవంతం చేసి నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు





హసన్పర్తి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హను మకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధిం చిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రా యాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిం దన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకు రావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని తెలిపారు. చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్స్డ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ చైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన సదస్సు

**భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం**

**రైతుకు అండగా ఉండేందుకు భూభారతి చట్టం తీసుకువచ్చాం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,మండల అధికారులు**




సంగెం, ఏప్రిల్ 17 (మేజర్ న్యూస్ సూర్య ) : మండల కేంద్రంలో రైతు వేదికలో గురువారం రోజున కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం -2025 రైతు సమస్యలకు సత్వర పరిష్కార అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవు ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద పలు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు కళాకారులతో డప్పు చప్పుల,కోలాటాల, ఆటపాటలతో అధికారులకు ఘన స్వాగతం పలికి భూ భారతి చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించినారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి ప్రజలకు వారు వినిపించారు. సదస్సుకు హాజరైన రైతులకు, మహిళలకు భూ భారతి చట్టం - విది విధానాలు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తేనా సందేహాలకు వారికి అర్థమయ్యేలా జిల్లా కలెక్టర్ సత్య శారద సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తేవడం జరిగింది.రాష్ట్రంలో తొలి విడతగా 4 మండలాల్లో అమలు చేస్తున్నామని,ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి అన్నారు.భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. రైతు భూముల సమస్యలకు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరణి పోర్టల్ లో ఏ ఒక్క నిర్దిష్టమైన సమస్య పరిష్కరించలేదన్నారు.మధ్య దళారులు రైతులను దోపిడీ చేశారన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా అధికారులు,మండల రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు, రైతులు మహిళలు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియ వేగవంతం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: డిజిపిఎస్ పరికరంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువైన డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయెచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఎల్.ఆర్.ఎస్ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జిడబ్ల్యుఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో 41 వేల 754 భూ ప్లాట్ ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు రాగా అందులో 24 వేల 699 దరఖాస్తులకు ఫీజుల చెల్లింపు కొరకు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో 5787 మంది 107 కోట్ల 61 లక్షల రూపాయల మేర ఫీజులు చెల్లించగా, 382 మందికి క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగిందని, మిగిలిన ఫీజు చెల్లించిన వారి దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. పట్టణాలు నగరాల్లో చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25 శాతం రాయితీ పై ఎల్.ఆర్.ఎస్ ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. విసిలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, డిఎఓ అనురాధ, డిటిసిపి జ్యోతి, జిల్లా మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు

**ఐనవోలు మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లు**









ఐనవోలు, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సూర్య: రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాలులో ప్రజా పాలన, ప్రగతి బాట భూభారతి చట్టం రైతులకు చుట్టం, భూభారతి చట్టంపై ప్రజలు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా నూతన చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జవాబిచ్చారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మామునూరు సభలో అనేక సమస్యలమయంగా ఉన్న ధరణి పోర్టల్ ను రద్దు చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంగా భూసమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. సమస్యల మయంగా మారిన ధరణి పోర్టల్ స్థానంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం నిలుస్తుందన్నారు. భూభారతి చట్టంతో భూ కబ్జాదారులకు వణుకు పుడుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటలపాటు అందుబాటులో ఉంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, నాయకులు ఎప్పుడు వెళ్లిన వెంటనే అపాయింట్మెంట్ లభిస్తుందన్నారు. ధరణిలో ఉన్న లోపాలు, ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రజలు, రైతుల అభిప్రాయాలను స్వీకరించడం జరిగిందన్నారు. అందరి అభిప్రాయాల మేరకు భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా ప్రజలతో, ప్రజలందరి మధ్యలో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు సూచించారని తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూ భారతి చట్టం జూన్ రెండవ తేదీ నుండి ఆన్లైన్ అవుతుందన్నారు. ఐనవోలు తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం త్వరలో చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న ఈ సదస్సులో చట్టానికి సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. చట్టం తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులు, ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతులు, ప్రజలు చెప్పేవి వాస్తవమైనవి కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉండేదని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల భూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురాధ, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో రఘుపతి రెడ్డి, హసన్పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానిక నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

---

### ఈ నెల 21న ఉద్యమకారుల ఫోరం నిర్వహిస్తున్న

# ప్లీనరీని విజయవంతం చేయండి



తొర్రూర్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాదులో ఏప్రిల్ 21న ఉద్యమకారుల ఫోరం నిర్వహిస్తున్న ప్లీనరీని, విజయవంతం చేయాలంటూ, ఉద్యమకారుల పోరం ప్లీనరీ పోస్టర్ ను తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద అవిష్కరించటం జరిగింది తొర్రూర్ మండల ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు తాళ్ళ మల్లయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహ రెడ్డి బౌరిశెట్టి అల్లా బాబు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత డిసెంబరు 2023ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలయిన 250 గజాల స్థలముతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం 5లక్షలరుపాయలు 25 వేల రూపాయలు పింఛన్ ను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందుకు య్యావతు తెలంగాణ ఉద్యమకారులు రేవంత్ రెడ్డికి మద్దతు గా కాంగ్రెస్ పార్టీ ,అధికారంలోకి రావటానికి మా వంతు బాధ్యత నిర్వహించామని తెలిపారు. కాబట్టి ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్ లో ,నిర్వహించే ప్లీనరీకి వేలాదిగా తరలివచ్చి విజయవంతము చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కొండ వెంకన్న డివిజన్ అధ్యక్షుడు ఆనపురం వెంకన్న సధాకర్ వేల్పుల వెంకన్న విద్యాసాగర్ తది తరులు పాల్గొన్నారు

---



# నష్టం పై నివేదిక తయారు చేయండి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: అకాల వర్షాలతో దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---



## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### బి.ఎస్.పి రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి

### బిఎస్పి జిల్లా అధ్యక్షు పొన్నం బిక్షపతి గౌడ్

టేకుమట్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: గత మంగళవారం రాత్రి వడగల్లు, ఈదురు గాలులతో అకాల వర్షం కురవడం వల్ల పంటలు నష్టపోయిన రైతులందరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గురువారం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి వర్మ ఆధ్వర్యంలో మండలంలోని దుబ్యాల గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పొలాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురవడం వల్ల మొక్కజొన్న, వరి, మామిడి, అరటి తోటలు విపరీతంగా వీచిన గాలులకు మిర్చి, మొక్కజొన్న, వరి పొలాలు నేలవాలి పోయి వరి గింజలు రాలిపోయాయని, అరటి మామిడి తోటలు విరిగిపోయి కాయలు రాలిపోయాయని, అకాల వర్షం వల్ల చేతికొచ్చిన పంటలు నేలపాలు అయిపోయాయని రైతులు బోరు నా విలపిస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్ట సర్వేలు చేయించి రైతులను ఆదుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ జిల్లా ఉన్నత అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు సంగీ మల్లయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

**ఇందిరమ్మ కమిటీలచే అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలి**

**ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, ఏప్రిల్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పథకాల అమలు చేయడం లో వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.గురువారం జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ, పింఛన్లు, కుక్క కాటు నివారణ, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా లోని అన్ని మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. మండల స్థాయిలో, పురపాలికల్లో ఇందిరమ్మ కమిటీల,వార్డు కమిటీల ద్వారా ఈ నెల 18 నుంచి 21 వరకు ఎంపీడీవోలకు చేరే దరఖాస్తుల జాబితా ప్రకారంగా లబ్ధిదారులను గుర్తించాలని, 22వ తేదీ నుంచి గుర్తించిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, ప్రస్తుతం వారు ఉంటున్న ఇంటిని, పైకప్పును పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. మే 2న గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మే 3 నుంచి 5 వరకు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆ తదుపరి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల స్థాయిలో బ్యాంకర్ లతో సమావేశాలు నిర్వహించాలి, తెలంగాణ రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పన కింద ఒక్కొక్కరికి రూ. 50,000 నుంచి రూ. 3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఒక్కో యూనిట్కు గాను రాష్ట్ర ప్రభుత్వం 60 నుంచి 100 శాతం వరకు సబ్సిడీ ఇస్తుండగా, అభ్యర్థి భరించాల్సిన మిగిలిన మొత్తాన్ని కూడా బ్యాంకు నుంచి రుణంగా అందిస్తుండటం విశేషమన్నారు. యూనిట్ ల ఏర్పాటుకు రూ.50 వేల వరకు 100 శాతం సబ్సిడీ, రూ.50,001 నుంచి రూ.1,00,000 వరకు 90 శాతం సబ్సిడీతో 10 శాతం బ్యాంకు రుణం, రూ.1,00,001 నుంచి రూ.2,00,000 వరకు 80 శాతం సబ్సిడీతో 20 శాతం బ్యాంకు రుణం, రూ.2,00,001 నుంచి రూ.4,00,000 వరకు 70 శాతం సబ్సిడీతో 30 శాతం బ్యాంకు రుణం, వల్నరబుల్ గ్రూప్స్కు రూ.లక్ష వరకు 90. శాతం సబ్సిడీతో 10 శాతం బ్యాంకు రుణం, మైనర్ ఇరిగేషన్‌కు 100 శాతం సబ్సిడీ అందించనుందని తెలిపారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన, ఆయా గ్రామాల్లో ఉంటున్న శాశ్వత నివాసి అయి ఉండాలన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు.గ్రామాల వారీగా దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా విభజించుకోవాలన్నారు. దరఖాస్తుదారులు ఇది వరకు ఏమైనా రుణాలు పొంది ఉన్నారా, సిబిల్ స్కోర్ ఖచ్చితంగా ఉండాలని, ఆ స్కోర్ ఎంత ఉంది వంటి వివరాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఈ పథకానికి 24వ తేదీ వరకు గడువు ఉందని, ఆసక్తి గల వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద రుసుములు చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఈ మేరకు



రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.వీధి కుక్కల పట్ల ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఒంటరిగా చిన్నారులను బయటకు పంపకూడదని, దారి వెంట వెళ్లే వారు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కుక్క కాటు నుంచి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు కుక్క కరిస్తే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు తెలపాలన్నారు. కుక్కల బారిన పడకుండా రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయకూడని పనులపై విద్యా శాఖ రిసోర్స్ పర్సన్లకు, ఎంపీఓలకు, స్వయం సహాయక సంఘాలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపాలిటీలలో టీఎంసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వీధి కుక్కల బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాల్ ల నుంచి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వాహకులు, జంతు ప్రేమికులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, మునిసిపల్ కమిషనర్ లు వెంకటేశ్వర్లు, రవీందర్, డీపీఓ స్వరూప, డిప్యూటీ సీఈఓ సరిత, ఎల్డీఎం శ్రీధర్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు ధరణి పేరుతో వేల ఎకరాలు కబ్జా చేశారు

**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం**

**భూ భారతి చట్టంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి**

**దొంగ రిజిస్ట్రేషన్ చేసిన అధికారుల పాత్రపై విచారణ జరిపించాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్) ఏప్రిల్ 17,మేజర్ న్యూస్(సూర్య):గతంలో ధరణిలో పరిష్కారం కానీ కొన్ని భూ సమస్యలను ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూ భారతి లో పరిష్కరించుకోవచ్చునని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.గురువారం జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆర్. ఓ.ఆర్.(రికారడ్స్ ఆఫ్ రైట్స్) చట్టం భూ భారతి పై మండల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూభూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో మండలాల్లో పరిష్కారం కానీ కొన్ని భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.అందుకే రైతులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సులను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తు న్నామన్నారు.ఈ చట్టం కింద భూమి పై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో పేర్లు, సర్వే నెంబర్లు వంటివి తగిన ఆధారాలతో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూ భారతిలో హక్కుల రికార్డ్ లలో





తప్పుల సవరణకు అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో భూ భారతిలో భద్రత ఉంటుందన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతి అని ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చట్టంలోని ప్రాధాన్యత వివరాలను ప్రజలకు సులువుగా అర్థమయ్యే రీతిలో కరపత్రంపై ముద్రించి విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూ భారతి ని ప్రవేశ పెట్టిందన్నారు. భూ సమస్యలున్న వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు. ఇకనుండి భూములకు సంబంధించిన పహాణిలను ఆన్లైన్ లోనే కాకుండా హార్డ్ కాపీలను రికార్డుల రూపంలో జాగ్రత్తగా భద్రపరుస్తామన్నారు. భూభారతితో భూముల ఆక్రమణలకు తావుండదని, రెవెన్యూ పరంగా పూర్తి చర్యలు తీసుకుంటూ భద్రత కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అన్ని మండలాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా భూ భారతి పై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి.ఎస్ వెంకన్న, మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసీల్దార్ సరస్వతి,ఎంపీడీఓ శంకర్,ఎంపీవో శ్రీపాద మధుసూదనచారి, ఆర్ ఐ వినీత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

కాళేశ్వరం ఏప్రిల్ 17 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఈవో కార్యాలయం వద్ద దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్, విద్యుత్, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 15 నుండి 26 వ తేదీ వరకు కాళేశ్వరం లో జరుగు సరస్వతీ పుష్కరాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని, పుష్కరాల అభివృద్ధి పనులు వెంటనే సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మరియు దేవస్థానం ఈవో ఎస్ మహేష్ పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



టేకుమట్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్( వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం(51) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు, టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ ( వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం బుధవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ ఇంట్లో పడుకుని ఉండగా, సదానందం ఒక్కడే ఆరు బయట పడుకున్నాడని, గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు ఐదు గంటలకు కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూసేసరికి సదానందం కనబడకపోవడంతో పరిసర ప్రాంతంలో చూడగా వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న బావి దూలానికి చీరను కట్టి మెడకు చీరను కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉన్నాడు. సదానందం గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య పెండెం అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు.



# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



ఎనుమాముల, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనమామూల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి





పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల కు అక్కచెల్లెమ్మలకు జీరో వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ అక్షరాభ్యాసం

టేకుమట్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట అంగన్వాడి ఒకటవ, రెండవ సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు వంగ వనమాల, దూడపాక నిర్మల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ, అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ ముఖ్య అతిథిగా హాజరై చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, వెయ్యి రోజులు శిశువు రూపం దాల్చినప్పటినుండి డెలివరీ అయిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు






పోషకాహారం అవసరమని, గర్భిణీలకు బాలింతలకు పలు సూచనలు సలహాలు చేశారు. అందుకే గర్భిణీ స్త్రీలు బాలింతలు అందుబాటులు ఉండే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు తక్కువ ఖర్చులలో ఎక్కువ పోషకాలు లభించే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు ఒక పూట చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను తినడం అలవాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. జింక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, కూల్ డ్రింక్స్, లాంటివి తీసుకోకూడదని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, యుపిఎస్ ఉపాధ్యాయులు హరికృష్ణ, ఆయాలు వినోద, గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ అవగాహన సదస్సు



రేగొండ,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస(పోషణ పక్వాడ) ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా వర్కర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. పోషణ మాస పక్వాడ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ సిడిపిఓ మల్లేశ్వరి, స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, జిల్లా హెల్త్ సూపర్వైజర్ డాక్టర్.ఆస్మా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో సిడిపిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ.. పోషన పక్వాడ మాస అవగాహన సదస్సు ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవగాహన సదస్సులో ముఖ్యంగా మహిళలు, గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ పక్వాడ కార్యక్రమం ఉద్దేశం 1000 రోజుల పాటు స్త్రీలు బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ దశ నుంచి(270) 9 నెలల కాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు, 0-2 పిల్లలనుంచి 730 రోజులు పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఆరోగ్య జాగ్రత్తలను పాటిస్తే ఆరోగ్యవంతమైన పిల్లలను దేశానికి అందించిన వారవుతామన్నారు. పిల్లలకు పోషకాహారం,పరిశుభ్రత, ఆరోగ్య సూచనలు,ఉద్దీపన (శానిటేషన్) పాటిస్తూ ఉంటే ఆరోగ్యవంతంగా పిల్లలు ఎదుగుతారని సిడిపిఓ మల్లేశ్వరి అవగాహన కల్పించారు. ఈ1000 రోజుల దశ స్త్రీలకు పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సిడిపిఓ మల్లేశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అంగన్వాడి టీచర్స్ రంగులతో వేసిన తల్లులు పిల్లలకు చేసి పెట్టే వంటకాల స్టాల్ ను చూసి అభినందించారు. అనంతరం కార్యక్రమంలో బాలింతలకు అన్నప్రాసన, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వి.సంధ్య,రమాదేవి,ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉద్యానవన శాఖాధి కారిగా సునీల్

## పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు 317 ఉత్తర్వులు ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ కాగా వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అవడంతో హార్టీ కల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ సునీల్ కుమార్ కు జిల్లా ఉద్యాన వన శాఖా అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సంచాలకులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉద్యాన వన శాఖాధికారిగా నియమించబడిన సునీల్ కుమార్ గురువారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తన నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

## వరి ధాన్యం కొనుగోళ్ల జాడేది?

### మాజీ ఎంపిటి బండం రాజమణి



కాటారం, ఏప్రిల్ 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక గింజ వరి ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని రేగుల గూడెం మాజీ ఎంపిటిసి బండం రాజ మణి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులు భూగర్భ జల బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి కంటిమీద కునుకు లేకుండా పోసే కొద్దిపాటి నీరు మడి మడికి మళ్లించి, ఆరుగాల ఎండలో కష్టపడి పంట ఎండి పోకుండా కాపాడుకోని, పంట పండిస్తే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెపుతున్నారు అన్నారు. కారు మబ్బులు కమ్ముకుంటున్నడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్పటికీ. అది సరైన సమయంలో క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. సరైన సమయంలో పంట చేతికి వచ్చాక ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత కూడా ఐకెపి, సింగిల్ విండో సొసైటీ గాని ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్మడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు రైతులకు అడ్డగోలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం అనేక ప్రజా రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా రైతుబంధు ,రైతు రుణమాఫీ లను ఎగ్గొట్టి రైతుల ను హరి గోస పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల ఉసిరి పోసుకుంటుందని అన్నారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు జరపాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాజమణి తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



### బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

### బడి బాట బ్యానర్ ఆవిష్కరించిన ఎంపీడీవో కిషన్

రాయపర్తి, ఏప్రిల్ 17(మెజర్ న్యూస్ సూర్య): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జి కిషన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారే కృష్ణమూర్తి,ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట కార్యక్రమ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న 8 మంది విద్యార్థులు గురుకులాలలో సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

## హత్యాప్రయత్నం చేసిన వ్యక్తిని జైలు కి తరలింపు



కన్నాయిగూడెం, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య): ఇటీవలే కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్లో ఏప్రిల్11 న నమోదు అయిన కేసులో బౌతు రాజును కత్తితో పొడిచి హత్య ప్రయత్నం చేసి పరారీ లో ఉన్న దుర్గం మహేష్ ని పట్టుకొని రిమాండుకు పంపడం జరిగిందని కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. అలాగే ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడవద్దని అలా చట్టాన్ని ఉల్లం గిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం సివిల్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ దండుకు వెన్నుదన్నుగా స్టేషన్ ఘనపూర్

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## హామీలు అమలు అయ్యేవరకు ప్రశ్నిస్తూనే ఉంటాం

## అక్రమ అరెస్టులకు భయపడకండి

## స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి కడియం చేసింది శూన్యం

## మున్సిపాలిటీ అడ్డుకున్నది కడియం



జఫర్ ఘడ్, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి గులాబీ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి విజయాన్ని అందించిన నియోజకవర్గం స్టేషన్ ఘన్పూర్ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బీ అర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం మండల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య తో పాటు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రెండు మండలాల క్లస్టర్ ఇన్చార్జిలు మండల నాయకులు వారు బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం సిద్ధం చేసిన నివేదికను డాక్టర్ రాజయ్య, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం త్యాగాలకు పుట్టినిల్లు ఆనాడు టిఆర్ఎస్ పార్టీ



స్థాపించినప్పటి నుండి అనగా 2004 నుండి ఇప్పటివరకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతూనే ఉంది ప్రతిసారి గులాబీ జెండాకు వెన్నుదన్నుగా మన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం నిలబడింది స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి తన హయాంలోనే జరిగింది అని మొత్తం తానే చేసుకుంటున్నారని డబ్బాలు కొట్టుకుంటూ అబద్ధాలు కడియం శ్రీహరి మాట్లాడుతున్నారని అని విమర్శించారు. గులాబీ శ్రేణుల అండదండలతో గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లోకి వెళ్లారని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. . బీఆర్ఎస్ రజతోత్సవ సభలో రెండు మండలాల నుండి సుమారుగా 3000 మందికి తగ్గకుండా పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. రాబోవు రోజుల్లో మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు,నేను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎప్పుడూ మీకు అండగా ఉంటాము అని అన్నారు.

**డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.**

2004 నుండి 2024 వరకు కడియం చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. శిలాఫలకంపై కడియం పేరు చూపిస్తే 'ముక్కు నెలకు రాస్తా' అంటూ వ్యాఖ్యానించారు.మంత్రిగా పనిచేసిన కడియం బూతులు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. దేవాదుల ప్రాజెక్టు కడియం సృష్టికర్త అంటూ ఆయన చెబుతుండటం తప్పుడు ప్రచారమని అన్నారు. దేవాదులలో రాయి పడిందే తప్ప, తట్టెడు మట్టికూడా తీయలేరు. అలాంటి వారు ప్రాజెక్టు సృష్టికర్తల వుతారా? అని నిలదీశారు.అలాగే స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి కడియం ఒక్క ఎకరానికి కూడా నీళ్లు తేలేదన్నారు. దేవాదుల ద్వారా నీళ్లిచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. కాంగ్రెస్ 40 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం అయితే 5 లక్షల ఎకరాలకు పైగా సాగు నీరందించింది అని వివరించారు. యూనివర్సిటీ స్థాపన కడియం వల్ల లేదని, ఎవరి పుణ్యామో స్థాపించబడిందని ఆరోపించారు. 800 కోట్ల అభివృద్ధి అన్నది కడియం డొల్లతనం. 30 శాతం పంటలు ఎండిపోయిన వాస్తవాన్ని ఒప్పుకోకపోవడం సిగ్గు అని అన్నారు.కడియం బినామీల పేరుతో కాంట్రాక్టులు తీసుకున్నారని, ఆయన అల్లుడి పాత్రపైనా ప్రశ్నలు లేవనెత్తారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కాబట్టి కడియంపై ఒక్క కేసు కూడా లేదు. అని అన్నారు. కడియం శ్రీహరి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ప్రజలకు వినిపించారు. దమ్ము ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు మారపాక రవి, మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, మాజీ రైతు కోఆర్డినేటర్ కడారి శంకర్, క్లస్టర్ ఇన్చార్జులు పెంతల రాజ్ కుమార్, యారా సోమిరెడ్డి, మారపల్లి కరుణాకర్, పులి ధనుంజయ్, ఆకారపు యాకయ్య, నాయిని నరేష్, ఎడ్ల రాజు, ఎండి నజీర్, కోత్వాల్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, ప్రధాన కార్యదర్శి రజిత, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు

## స్కై విజన్ డిజిటల్ లో చోరీ

## ఎస్ఐ తాజొద్దీన్



ఏటూరునాగారం: ఏప్రిల్ 17మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని స్కై విజన్ డిజిటల్ ఆఫీస్లో ఈనెల 9వ తేదీన కొంత మంది చోరికి పాల్పడి సెటాప్బాక్సులను ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. స్కై విజన్ యజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల చిత్రాలు, విడియో రికార్డు అయ్యిందన్నారు. ఇందులో రామన్నగూడెం గ్రామానికి చెందిన అక్కిపెల్లి రాఘవ, గార నిశాంత్(పండు) వీరు ఆఫీస్ వద్దకు చేరుకొని పై అంతస్తులో ఉన్న బాక్సులు ఎత్తుకెళ్లారన్నారు. పక్కా సమాచారం మేరకు రాఘవ ఇంటి వద్ద ఇద్దరు పంచ్ల సమక్షంలో బాక్సులను రికవరి చేశామన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలు, సంఘటనలు వెంటనే బయట పడుతాయన్నారు. 17ఎంయూఎల్052ృ 53 దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఇంటి వద్ద లభించిన బాక్సులు, తనిఖీలు చేస్తున్న పోలీసులు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవం

## డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

గణపురం రూరల్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ హీమో ఫీలియ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది రక్తం లో ఉండే ఫ్యాక్టర్ 8 ,9 లోపం కారణంగా వస్తుందని.ఆనువంశికంగా కూడా వస్తుందని అన్నారు. ఈ లక్షణాలు..జాయింట్ లో రక్త స్రావం, కండరాల నొప్పులు, వాపు ఉంటుందని క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవడంతో పాటుచిన్న దెబ్బల కు, గాయాలు నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వేణు ఏ ఎన్.ఎం లు వినోద, ఆశా వర్కర్లు గీతా, సుమలత సిబ్బంది పాల్గొన్నారు.

## కొంపెల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం



భూపాలపల్లి రూరల్ ,ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొంపల్లి గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ సి ఓ ఎస్ సూపర్వైజర్ ఆకునూరి సునిత, ప్రైమారీ స్కూల్ హెచ్ఎం విజయ , ఉపాధ్యాయులు రమేష్, కోమల, గ్రామపంచాయతీ సెక్రటరీ లింగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు ,పిల్లలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి పోషకాహారం పరిశుభ్రత గర్భిణీ స్త్రీల మానసిక ఆరోగ్యం గురించి వివరించారు అనంతరం ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం విజయ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తూ అంగన్వాడి నుండి ప్రైమరీ స్కూల్ కు పిల్లలను పంపించాలని కోరారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎం సుధేష్ణ, వి స్వరూప, ఐ రజిత ,బి మమత ఆశా కార్యకర్తలు ఎం రజిత, ఎన్ వెంకటలక్ష్మి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## నూతన జంటకు బాలకిషోర్ కానుకను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

గీసుగొండ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య)చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన నాగనబోయిన వినోద – ఓదేలు దంపతుల కుమారుడు మహేష్ – కావ్య దంపతుల రిసెప్షన్ కు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన కానుకను అందచేశారు.కార్యక్రమంలో చాపర్తి కనకయ్య, గాడుదుల బొంద్యాలు, మర్రి చేరాలు, గిరిశెట్టి వీరస్వామి, తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బాలాజీ నాయక్



ములుగు రూరల్, ఏప్రిల్ 17 ( మేజర్ న్యూస్ సూర్య) : లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ములుగు జిల్లా దేవగిరి పట్నం గ్రామానికి చెందిన బాదావత్ బాలాజీ నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు. బాలాజీ నాయక్ సేవా దృక్పథా న్ని దృష్టిలో పెట్టుకొని లంబాడా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియ మించినట్లు పేర్కొన్నారు. కాగా తనను లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు దేవానాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కేటాయించినందుకు జాతి జాగృతం కోసం నిరంతరం కృషి చేస్తానని బాలాజీ నాయక్ తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



గణపురం రూరల్, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన రాస మల్ల మంజుల (50) ఎంజీఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత శుక్రవారం రాత్రి మంజుల క్రిమిసంహారకమందు సేవించగా అది గమనించిన కుటుంబ సభ్యులు మొదట ములుగు ఏరియా ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మంజుల మృతి చెందింది. భర్త వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నారు.

## చికిత్స పొందుతూ వృద్దురాలు మృతి

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్17,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామానికి చెందిన దార సంతోష (60) అనే వృద్ధు రాలు గ్రామంలో రెండు రోజుల క్రితం కిరాణం షాపుకు వెళ్లి వస్తుండగా ఆమెను పల్సర్ బైక్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స మిమిత్తం పోలీసులు ఆమెను వరంగల్ ఎంజీఎం కు తరలించారు.చికిత్స పొందుతూ వృద్ధురాలు గురువారం మృతి చెందారు. పల్సర్ బైక్ తో ఢీకొట్టి వృద్ధురాలు మృతికి కారకుడైన రాజేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణు తెలిపారు.

# ప్రతి గ్రామం నుండి రజితోత్సవ వేడుకలకు తరలిరావాలి




## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొన్నగండ్ర

టేకుమట్ల ,ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ వేడుకలకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.ముఖ్య కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి టేకుమట్ల మండలం రామకిష్టాపూర్ (టీ) నుండి వెంకట్రావుపల్లి (బి) వరకు మండల అధ్యక్షుడు





సట్ల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వైద్యాధికారి : డాక్టర్ గోపాలరావు

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 17మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు గురువారం సందర్శించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరగబోయే ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మొదట ఉప కేంద్రాల వారిగా లెఫ్ట్ అవుట్, డ్రాప్ అవుట్, మరి యు టీకా డ్యూ ఉన్న పిల్లల జాబితాను తయారు చేసుకోని, అటు తరు వాత జాబితా ఆధారంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్నీ, నిర్వహించి అందరికీ టీకాలను వేయించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను, ఓపి రిజిస్టర్ను, వడదెబ్బ నివారణకు ఏర్పాటుచేసిన జింక్ మరియు ఓఆర్ఎస్ కార్నర్ను పరిశీలించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలకు వచ్చే రోగులకు జింక్, ఓ.ఆర్.ఎస్ వాడకంపై తెలి యజేసి, వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని,





గర్భిణీ స్త్రీల అంచనాల ప్రసూతి క్యాలెండర్ను పరిశీలించి, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనె, డెలివరీ అయ్యేటట్లు చూడాలని ముందస్తుగానే వారికి సాధారణ ప్రసూతి పట్ల లాభాలు సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను తెలియజేయాలని , పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని వెంకటాపూర్ వైద్య సిబ్బందికి సూచించారు. అటు తర్వాత సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తూ, ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు జిల్లా మాత సంరక్షణ మరియు పోషణ అధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణాధికారి డాక్టర్. రణధీర్, డాక్టర్ గౌతం, డెమో. సంపత్ ,మిడ్లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సంఘ మిత్ర, ఫార్మాసిస్ట్ రాజమణి, స్టాఫ్ నర్స్ మనెమ్మ , ఆయుష్ ఫార్మసిస్ట్ సంధ్య మొదలగు వారు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 18 ఏప్రిల్ 2025

# సోనియా, రాహుల్ గాంధీ ల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి





## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య : గత 20 సంవత్సరాల క్రితం నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రథమ ముద్దాయిగా సోనియా గాంధీ పై, రెండవ ముద్దాయి రాహుల్ గాంధీ పై నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసును నమోదు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం తెచ్చిన గాంధీ కుటుంబం నుండి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఉన్నారని ఆనాడు అనేకమంది స్వాతంత్ర సమరయోధులతో కలిసి 12 సంవత్సరాలు జీలు జీవితం గడిపి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, నెహ్రూ కుటుంబ సభ్యురాలిగా, ఇందిరా గాంధీ కోడలుగా, రాజీవ్ గాంధీ భార్యగా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల కలలు సహకారం చేసిన వ్యక్తి సోనియా గాంధీ అని కొనియాడారు. 1975లో 350 మందిని బలి తీసుకున్నారని, అలాంటి సంఘటనలు మళ్ళీ రాకూడదని తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన వ్యక్తి సోనియాగాంధీ అని అన్నారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ల పై నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులను పెట్టిందని రాబోయే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంకు లోకి వస్తుందని కుట్రతో బిజెపి తర ఎనిమిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి కుట్రపూరితంగా బిజెపి ప్రభుత్వం నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీని ఏ 1 గా రాహుల్ గాంధీని ఏ 2 గా పెట్టి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని మోడీ, అమిత్ షా అహంకారంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా కించపరిచే విధంగా, అవహేళన చేసే విధంగా ఎవరిని లెక్క చేయకుండా మాట్లాడుతున్నారని భారతదేశానికి తామే రాజుల మని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఏ వన్ గా సోనియా గాంధీ పై, ఎటుగా రాజీవ్ గాంధీ పై పెట్టిన కేసులకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు శాయంపేట మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించామని తెలిపారు. వెంటనే సోనియా, రాహుల్ గాంధీ లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు సభ్యులు బాసాని చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, డిటి రెడ్డి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, శంకరాచారి, శ్రీనివాస్, బాసాని శాంత, రవి, రవి పాల్, బాసాని లక్ష్మీనారాయణ, వెంకటపతి, రాజిరెడ్డి, ఎండి రఫీ, రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్షం







తరిగొప్పుల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ శారద మాట్లాడుతూ మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని వారు తెలిపారు పరిశుభ్రత పట్ల ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు

# సీఐ రవికుమార్ కు ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 17.మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్ ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్చి 31న జరిగిన సుపారీ మర్డర్ కేసును చెందించిన పోలీస్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ క్రమంలో గార్ల, బయ్యారం సీఐ రవి కుమార్ కు ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సుఫారి మర్డర్ కేసులో అత్యంత చకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం లో ముఖ్య పాత్ర పోషించిన సీఐ రవి కుమార్ నీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకెన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

# ఏప్రిల్ 27న చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి.



## -మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 17.బయ్యారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతు తమ అభిమాన నాయకుడు కేసీఆర్ వస్తున్నాడని,కేసీఆర్ ని చూడడం కోసం,కేసీఆర్ మాట్లాడితే వినడం కోసం, ప్రజలు కోరుకున్న పాలన అందించి, స్వరాష్ట్రాన్ని తీసుకొచ్చి, పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన చరిత్ర కేసీఆర్ దని,వరంగల్ సభలో పార్టీ శ్రేణులకు దిశ నిర్ధేశం చేయనున్నారని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రెస్ గల్లంతు కాబోతుందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి,అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ఈ ప్రభుత్వ తీరు మారాలని,సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రశ్నించిన ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని , మహబూబాబాద్ జిల్లాలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు సమిష్టిగా ముందుకు వెళుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సహాన్ని నింపుతున్నారని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయగలరని ప్రజలను మాజీ మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, శ్రీకాంత్,శోభన్,శ్రీను,రాజేష్, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బడిబాట





తరిగొప్పుల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అన్నారు విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసినందున వచ్చే విద్యా సంవత్సరాన్ని గాను ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు అనంతరం వారు గ్రామాలలోని  వాడ వాడ లో పర్యటిస్తూ ప్రభుత్వ పాఠశాల మీద తల్లిదండ్రులకు గౌరవం  పెరుగుతుందని , తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు మధ్యాహ్న భోజనం యూనిఫాంలో అన్ని అర్హతలు కలిగి ఉపాధ్యాయులు మంచి విద్య బోధన ఉంటుందని కనుక విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల వద్ద ప్రభుత్వ పాఠశాల ముద్దు అనేది నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు మార్పు తీసుకురావాలని ఉద్దేశంతోనే ముందస్తు పడిబాట కార్యక్రమాన్ని చేపట్టామని వారు అన్నారు తల్లిదండ్రులు స్పందిస్తూ తప్పకుండా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలోనే మా పిల్లలు పంపిస్తామని వార్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల సునీత సిఆర్పి మహాలక్ష్మి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ జోసఫ్ బివి లక్ష్మీనారాయణ అంగన్వాడి టీచర్ సంతోష పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్...
### 100 కిలోల బియ్యం అందజేత..



కేసముద్రం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్,గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేసి సమ్మయ్య గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఎవరి ఇంటిలోనైనా సరే విషాదం నెలకొన్న,అట్టి విషయాన్ని తనకు తెలిపిన వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్న సమ్మయ్య గౌడ్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో  ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, రాజా నాయక్, వెంకటమ్మ, సౌజన్య, సంగీత, సదానందం, మదన్,ధనమ్మ, ప్రవీణ్, మహేష్,మల్లేష్, పుష్ప,ప్రతిభ,నితిన్, కృష్ణ,రాము తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పోషణ పక్వాడి కార్యక్రమం

### గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేకంగా
### పోషణ పక్షం 2025 కార్యక్రమం

కమలాపూర్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య  :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ - 4 లో పోషణ పక్వాడీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పద్మ మాట్లాడుతూ గర్భవతిగా నిర్ధారణ అయినప్పటినుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజులపాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, గర్భిణీలు, బాలింతలకు సంరక్షణ పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి అవగాహన కల్పించడమే కాకుండా శిశువు పుట్టినప్పటినుంచి వెయ్యి రోజుల వరకు వారిని తామంతా మానిటర్ చేయనున్నట్లు తెలిపారు. అందుకోసమే పోషణ పక్వాడీ కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తల్లుల, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. ఈ పోషణ పక్వాడి కార్యక్రమం కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులను పోషకాహార లోపం నుండి విముక్తి చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, మరుగుదొడ్డి ఉపయోగం, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, సురక్షితమైన మంచినీటిని తాగడం పై అవగాహన కల్పించడం, ఆహార పదార్థాలలో చిరుధాన్యాల ఉపయోగంలో భాగంగా వంటకాల



ప్రదర్శన, రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించడం పోషణ పక్షం యొక్క కార్యక్రమాలని వాటన్నిటిని వివరంగా వివరించారు. గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత, అదనపు ఆహార విశిష్టత మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ సువర్ణ, అరుంధతి ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు, ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు సుమలత, కవిత, తల్లులు ప్రవళిక, మౌనిక, మమత, శృతి, బిందు, సుచిత, కిశోర బాలికలు ప్రసన్న, సంధ్యారాణి, స్మైలీ పాల్గొన్నారు.

# ఉదయశ్రీ మండల మహిళా సమాఖ్య నూతన పాలక కమిటీ ఎన్నిక



గూడూరు ఏప్రిల్ 17 మేజర్  న్యూస్( సూర్య) :  గురువారం రోజున  ఉదయశ్రీ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా నుండి సీనియర్ సిఆర్పి జి రజిత ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు ఎన్నికలకు మండలంలోని 56 వివో ల అధ్యక్షు రాళ్లు  పాల్గొనగా వారికి జి రజిత క్రొత్త బైలా గురించి ఎంపిక విధివిధానాల గురించి అందరికీ క్షుణ్ణంగా వివరించారు  అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులను(12) పాలకవర్గ(3) సభ్యులను అన్ని గ్రామైక్య సంఘాల నుండి హాజరైన 56 మంది అధ్యక్షురాల్ల తో ముందుగా మండలంను 12 నియోజకవర్గాలు ఏర్పాటుచేసి వారి నుండి 12 మందిని కార్యవర్గ సభ్యులుగా %జుజ%ఎంపిక చేసి వారికి పదవీకాలం లాటరీ (చీటీ )పద్ధతి ద్వారా నిర్ణయించి వీరి నుండి ముగ్గురు పాలకవర్గ సభ్యులని ఎంపిక చేశారు పాలకవర్గ సభ్యులలో అధ్యక్షురాలుగా శ్రీమతి భీమ గాని మయూరి- అయోధ్య పురం కార్యదర్శిగా మూడు విజయ( గోవిందాపురం )
 కోశాధికారిగా పోలేపాక ప్రియాంక (గూడూర్ ) గార్లను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రవీందర్, సీసీలు జ్యోతి, పర్వీన్, ఆశ,రాణి, ఐలయ్య, యాలాద్రి, కుమారస్వామి,అకౌంటెంట్ జ్యోతి, ఆపరేటర్ కోటి, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

# మహిళలకు గౌరవం పెంచిందే బిఆర్ఎస్



### పాలకుర్తి మండల బి.ఆర్.యస్ అధ్యక్షుడు నవీన్

పాలకుర్తి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య)మహిళలంటే మాకు చాలా గౌరవమని,మహిళలకు గౌరవం పెంచిందే బిఆర్ఎస్ పార్టీ అని మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి లు పత్రికా సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఖబర్దార్ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,మా మాజీ మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గ మహిళల కోసం డ్వాక్రా గ్రూపు సంఘాలు స్వయం సహాయక సంఘాల ద్వారా వందల కోట్లు వెచ్చించి మహిళలను అభివృద్ధిలో పురుషులతో సమానంగా ముందు ఉంచారని,వరంగల్ మరియు కొడకండ్ల లో టెక్స్టైల్స్ పార్కుల ద్వారా ఉద్యోగాలు వస్తాయి అన్న ఉద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు పెట్టి కుట్టుమిషన్లు ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మీరు పదే పదే మహిళలు అనే సెంటిమెంటును రగిలించి మహిళల యొక్క ప్రేమానురాగాలు పొందాలని చూస్తున్నారు,కానీ పాలకుర్తి ప్రజలు మీ మోసాలకు ఒకసారి మాత్రమే మోసపోయారు మరోసారి మోసం చేస్తామంటే పాలకుర్తి మహిళామణులు పులులు కాదు సింహాలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు హామీలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు.కానీ మీ మోసాలను పాలకుర్తి ప్రజలు తొందరలోనే గ్రహించి మీకు తగిన గుణపాఠం చెప్పాలని ఎదురుచూస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని  మరియు ప్రతి మహిళకు 2500 రూపాయలు ప్రతి నెల ఇస్తామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు నెరవేర్చలేదు.ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా మిమ్మల్ని మీ పార్టీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారు.మేము ప్రతిపక్షంగా విధానపరమైన అంశాలపైన పాలకుర్తి ప్రజల ప్రక్షాళన ఎప్పుడు కూడా మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటాం.అంతేకానీ మహిళల పట్ల అగౌరపర్చం మరియు మీ కుటుంబ వ్యవహారాలతో మాకు కానీ మా నాయకులకు కానీ ఎలాంటి సంబంధం లేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకుబ్ నాయక్,పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి,బానోత్ మహేందర్ నాయక్,పుస్కూరి కళింగ రావు, కటారి పాపారావు,వీరమనేని సోమేశ్వరరావు, కత్తి సైదులు, దొంతమల్ల గణేష్, పోశాల వెంకన్న, బీరెల్లి రవి వర్మ,జంపాల అంజయ్య, లాకావత్ సురేష్ నాయక్,వేణు రావు, కొల నారాయణ, ఉప్పలసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్..



కేసముద్రం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డ అంగన్ వాడీ సెంటర్ లో గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారుల ఎత్తు కొలిచి తూకం వేశారు. కార్యక్రమానికి హాజరైన ఐ సీ డీ ఎస్ సూపర్ వైజర్ ఆర్ విజయ మాట్లాడుతూ.. పోషకాహారం తోపాటు బరువు తక్కువగా ఉన్న పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె డాక్టర్ శివరాం, ఏఎన్ఎం సుమలత, అంగన్ వాడీ టీచర్ జె. లలిత, బి.లావణ్య, ఆయాలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### -డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్



దంతాలపల్లి,ఏప్రిల్ 17( సూర్య న్యూస్):మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ల్యాబ్, స్టోర్ రూం,ఫార్మసీ రూమ్ ని చెక్ చేసి,వైద్య సిబ్బంది,రోగులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు.రాష్ట్ర ,జాతీయ ప్రోగ్రాంల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదును తప్పకుండా చేయాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.అనంతరం నూతనంగా బాధ్యతలు తీసుకొని తొలిసారి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన డీఎంహెచ్వో రవి రాథోడ్ ని వైద్య సిబ్బంది శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత,స్టాఫ్ నర్స్ పద్మ,వైద్య సిబ్బంది మిట్టకోల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం



మరిపెడ,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎస్ హెచ్ వో బొలగాని సతీష్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించటం,కేసుల పరిష్కారంలో వేగిరం చూపటంతో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సతీష్ ను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా మరిపెడ స్టేషన్ సిబ్బంది ఎస్ఐ సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రైస్తవుల శాంతి ర్యాలీ..







### ర్యాలీని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..

కేసముద్రం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ (సూర్య): గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు గురువారం కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి విచ్చేసి స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతిబాపూలే సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి శాంతి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేఎంపీఎఫ్ మండల అధ్యక్షులు మునిగే జోసెఫ్ సురేష్, కేఎంసివైఎఫ్ అధ్యక్షులు వెంకట్ కన్నా,నాయకులు అల్లం నాగేశ్వర్ రావు, రావుల మురళి, చిలువేరు సమ్మయ్య గౌడ్ , నీలం దుర్గేశ్, బిర్రు వెంకన్న, పురం రాజమని రమేష్, జాతోత్ హరీష్ నాయక్, వల్లందాస్ రవి, కొమ్ము నాగరాజు, గొడిశాల వెంకన్న, శంకర్, చాగంటి కిషన్, మల్లెపాక తిమోతి పిల్లి కుమార స్వామి, ఆశీర్వాదం, ప్రభుజీవన్, థామస్ రెడ్డి, రూబెన్ పాల్, మహేందర్, సుధాకర్, ఫిలిప్, పేతురు, ఇశ్రాయేలు, కశ్మీనాధ్, రవి కుమార్, జాన్ వెస్లీ, జాన్ మెహబూబ్, శ్రీధర్, పీటర్ సింగ్, లాజరస్ గౌడ్, కర్నాకర్, విల్సన్, పృథ్వీరాజ్, బనిషెట్టి వెంకటేష్ ,జన్ను మహేందర్,తిప్పర్తి శ్రీధర్, కరుణాకర్ తో పాటు పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కరపత్ర ఆవిష్కరణ





### - ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందించాలి.
### - మన గ్రామంలో ప్రభుత్వ బడి ఉండగా - ప్రైవేటు ఫీజులు కట్టడం దండగ
### - ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కరపత్రాలను ఎంపీడీవో గుండె బాబు మండల విద్యాధికారి శ్రీధర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గుండె బాబు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ బడులలో అనుభవిజ్ఞులైన,సుశిక్షితులైన అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులతో విద్య బోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయటంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రొఫెసర్లుగా, ఇంజనీర్లుగా, దేశాన్ని రాష్ట్రాన్ని నడిపించే నాయకులుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. "మన గ్రామంలో ప్రభుత్వ బడి ఉండగా - ప్రైవేటు లో ఫీజులు కట్టడం దండగ" అన్నారు. మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం కోసం మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా కంప్యూటర్ ద్వారా బోధన నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిక్ ఉపాధ్యాయులు సువర్ణ, అరుంధతి, ప్రభావతి అలుక్ ఫాతిమా పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో ప్రజలపై కుక్కల దాడి..

### పలువురికి తీవ్ర గాయాలు..
### ఆసుపత్రికి తరలింపు..



కేసముద్రం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం, గురువారం తెల్లవారుజామున జామున వీధి కుక్కలు మూకుమ్మడిగా ప్రజలపై దాడి చేసి సుమారు పదిహేను మందిని తీవ్రంగా గాయపరిచాయి. వీధులలో వెళుతున్న పలువురు వ్యక్తులతో పాటు ఇంటి ఆవరణలో ఉన్న వారిపై సైతం వీధి కుక్కలు దాడి చేయగా పలువురి తలలకు తీవ్ర గాయాలయ్యాయి.కుక్కలు ఓ వృద్ధురాలు చెవిలో కొంత భాగం సైతం కొరికి వేశాయి. గాయపడ్డ వారిలో గ్రామానికి చెందిన సారయ్య, కోమల, పాపయ్య, మహబూబీ తో పాటు మరి కొంతమంది ఉండగా వారిని చికిత్స నిమిత్తం కేసముద్రం, మహబూబాబాద్ ఆసుపత్రులకు తరలించారు.గ్రామంలో వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి చాలామందిని తీవ్రంగా గాయపరచడంతో గ్రామంలో ప్రజలు ఇంటి నుండి బయటకు వచ్చేందుకు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

## లచ్చయ్య కు నూకల అభినవ్ రెడ్డి పరామర్శ



మరిపెడ,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల ప్రమాదంలో గాయ పడిన రిపోర్టర్ జిన్నా లచ్చయ్యను అబ్బాయిపాలెం గ్రామంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.లచ్చయ్య త్వరలోనే కోలుకుని తన వృత్తిలో మునపటి వలే చురుకుగా పాల్గొని సమాజ సేవలో భాగం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారి వెంట మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు అశోక్,అలువాల ఉపేందర్, గుండాగాని బాబురావు, గుండగాని సుందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి రవి పరామర్శించి ఓదార్చారు.ప్రజా శ్రేయస్సు కోరే జర్నలిస్టు త్వరగా కోలుకోవాలాన్నారు.

**సిపిఐ నేతల పరామర్శ...**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఆయనను గురువారం నాడు తన ఇంటి వద్ద సిపిఐ రాష్ట్ర సమితి కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, పరామర్శించారు.లచ్చయ్య త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు.ఆయన వెంట సిపిఐ జిల్లా సమితి నాయకులు అబ్దుల్ రషీద్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా
### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):ఏప్రిల్ 21 వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలోని నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనకు పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో ఉదయం 9:00 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని దేవరుప్పుల మండలానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు పాలకుర్తికి దాదాపు 100 మల్టీ నేషనల్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు కనీస వేతనం రూ 15000 వేలు ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 8978710201 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో పాల్గొనే యువతి, యువకులు పోస్టర్ పైనున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గొనాలని సద్వినియోగం చేసుకోవాలని బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్వో ప్లాంట్ వితరణ



కమలాపూర్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో మేకిన్ కంపెనీ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ మేకిన్ హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ వారు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వేసవి కాలంలో రోగులకు ఆర్వో ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ వారితో మాట్లాడి ఈ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కు కృషి చేసిన డాక్టర్ వరుణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం మేడూరి శ్రీనివాస్, ప్లాంట్ మేనేజర్ సురేష్ చందర్, అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ పవన్, ఆపరేషన్ ఆఫీసర్ వంశీ, సేఫ్టీ ఆఫీసర్ మోహన్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత ప్రమాణాలు గల విద్యనభ్యసించాలి





### 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు, గ్రాడ్యుయేషన్ డే
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల దాత వనమాల రమేష్

దేవరుప్పుల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల దాత రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వనమాల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రాడ్యుయేషన్ డే కేవలం ఒక కార్యక్రమం కాదని ఇది నేర్చుకునే ప్రక్రియ అని అభివృద్ధి ప్రకాశవంతమైన భవిష్యత్తు ఆరంభానికి ఒక ఉత్సాహమని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత ప్రమాణాలు గల విద్యనభ్యసిస్తూ పెద్దలను గౌరవిస్తూ ఆదర్శ పౌరులుగా ఎదిగి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. టోపీలు ధరించిన చిన్న గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరి మనసును కట్టిపడేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు మాధవి చైతన్య సునీత అరుణ సోమలక్ష్మి తల్లిదండ్రులు జ్యోతి విజయ శ్రావణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ



డోర్నకల్ ఏప్రిల్ 17: మేజర్ న్యూస్ (సూర్య)ఏప్రిల్ 21వ తేదిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సీతాఫల్ మండి లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూఎఫ్ రాష్ట్రకార్యదర్శి చంద్రగిరి కృష్ణమూర్తి కోరారు. గురువారం అమరవీరుల స్తూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు అనిచివేతకు గురైన నాటి ప్రభుత్వం,నేటి ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదికగా మరో మారు తమ గళం వినిపించేందుకు ఉద్యమకారులంతా నడుమ బింగించామని తెలిపారు.తెలంగాణ ప్రజులు ఉద్యమకారులను ఆదరించి కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు,జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎండి అస్గర్, డోర్నకల్ మండల ప్రెసిడెంట్ అజ్మీర పరిష నాయక్, టౌన్ ప్రెసిడెంట్ మామిడి నాగరాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నా, గుంటి కొమురెల్లి, మేకపోతుల వెంకన్న, గాజుల సురేష్, కోదాటి వెంకన్న, మాతంగి అనిల్, అజ్మీర వీరన్న,కుంబం ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## కౌకొండ అంగన్వాడి ల ఆధ్వర్యంలో పోషణ మాస పక్షం..



నడికుడ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం కౌకొండ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస పక్షం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారంతోనే తల్లి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రతి బిడ్డకి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతతో పాటు, పిల్లలకి స్థానిక ఆహార పదార్థాలు, చిరు ధాన్యాలతో వివిధ వంటకాలను తయారు చేసి అన్ని రకాల పోషకాలు అందేలా చూడాలని తల్లులకు సూచించారు. అనంతరం పిల్లల ఎదుగుదల ఎత్తు బరువు కొలతలు పరిశీలించారు. తల్లులకు బాలింతలకు పోషణ ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కమ్రోన్, స్వరూప, అరుణ, కల్పన, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## పలుపరీక్షల ఫీ తగ్గించిఎన్నికల ముందుఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్



నెల్లికుదురుఏప్రిల్ 17 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుపలు పరీక్షల ఫీ తగ్గిస్తామని ఇచ్చినవాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని బిఈడి అభ్యర్థులసంఘ రాష్ట్రఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతోకిరణ్ కుమార్ మాట్లాడుతూటెట్ అభ్యర్థులకు శాపంగా మారుతున్న సిబీటి వద్దు,పెన్ పేపర్ ముద్దుఅని, గ్రూప్స్ ఎగ్జామ్ కిపెన్ పేపర్ వాడుతుంటేప్రభుత్వం టెట్ విద్యార్థులతోసి బి టి పెట్టి చెలగాటం ఆడుతోందనిఅన్నారు.సి బి టి కారణంగా పేపర్ వాల్యుయేషన్అలవోక అవడంతోఅధికారులకు లాభం తప్ప విద్యార్థులకుదూర భారంతో పాటుఖర్చుతో కూడుకున్నది గా తయారైందని అన్నారు.గతంలో టెట్ ఫీ 200 ఉంటేప్రస్తుతం 750 కిపెంచారని అన్నారు.పెంచిన ఫీవెంటనే తగ్గించాలనిలేదంటేపెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు తప్పవని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తరలించొద్దు

### కలెక్టర్ కు వినతి పత్రం అందించిన దళిత నాయకులు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని అంబేద్కర్ విగ్రహాన్ని తరలించొద్దని, కూడలి ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని తరలించకుండా కూడలి ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని విన్నవించినట్లు తెలిపారు. అమరవీరుల స్తూపాన్ని యధావిధిగా ఉంచి గ్రామంలో జంక్షన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఇందులో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, జేఏసీ నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, నాయకులు మాడుగుల ఈశ్వరయ్య, మంగ రామచంద్రం, తాళ్లపల్లి మధుకర్, వేముల జగదీష్ తదితరులు ఉన్నారు.

## సంఘ సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



ఆత్మకూరు , ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన 300 మందితో రెండు సంవత్సరాలుగా చేయూత పురుషుల పొదుపు సంఘం కొనసాగుతుంది. ఇదే సంఘంలోని సభ్యులైన షేక్ వలి బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. పొదుపు సంఘంలోని సభ్యులకు ఇన్సూరెన్స్ లోని భాగంగా పాలకవర్గం వారు షేక్ వలి మృతదేహాన్ని సందర్శించి దహన సంస్కారాలకు వారి నామినీకి రూ.5000/ ఆర్థిక సహాయం అధ్యక్షుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీల రవీందర్ సంఘ పాలకవర్గ సభ్యులు బొడిగె రాంబాబు, సయ్యద్ కరీం, షేకు హుస్సేన్, సయ్యద్ యాకూబ్, నీలం కుమార్ ,మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ వలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో తెలంగాణ నెం.1





- సమయానికి ఖాతాల్లో నగదు
- కాంగ్రెస్ సంక్షేమాలతో పేదలు ఖుషి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్(సూర్య):రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకొనసాగిస్తుందని, దేశంలోనే రైతు సంక్షేమ పాలనలో తెలంగాణ ప్రభుత్వం నెం.1గా ఉందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో తానంచర్ల, బురహాన్ పురం,ఆనెపురం, చిల్లంచర్ల,బీచ్ రాజ్ పల్లి, అబ్బాయిపాలెం గ్రామాల్లో, మరిపెడ మునిసిపాలిటీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే అన్నివర్గాల అభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ఆదరణను పొందిందన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీతో పాటు రైతు లు పండించిన ధాన్యానికి క్వింటాకు బోనస్ రూ.500 ఇచ్చిన ఘనత తమదేనన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పాలనను ఓర్వలేని కొంతమంది నాయకులు విషప్రచారం చేస్తున్నారని, వారి మాటలను ప్రజలే తిప్పి కొట్టాలన్నారు.గత పాలకులు కొనుగోలు చేసిన ధాన్యం తాలూక డబ్బులు నెలల తరబడి పెండింగ్ లో ఉంచే వారని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ తో సహా నెలరోజుల్లో రైతుల ఖాతాల్లో వేస్తోందన్నారు.ఎలాంటి తరుగు,కోత లేకుండా కాంటాల్లో పారదర్శకత వహిస్తున్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పథకాలను ప్రజలే స్వచ్ఛందంగా వివరించాలని కోరారు.తొలుత తానంచర్ల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తానంచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి భౌతిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు.ఆయా కార్యక్రమాల్లో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, మండల నాయకలు కోట వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, మచ్చ వెంకట నర్సయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి,పాశం నరేష్ రెడ్డి,రామసహాయం పురుషోత్తం రెడ్డి,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,కందిబండ ప్రసాద్,తేజావత్ నెహ్రూనాయక్, రామసహాయం రఘునందన్ రెడ్డి,సీత వీరభద్రం, సోమయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ రమేష్,వెంకన్న,ఉపేందర్,మల్లు,రమేష్,వెంకన్న,రవి, మధ్దోజు వెంకన్న,బీకు, భిక్షపతి, లక్ష్మణ్,కిషన్,రామన్న,మంగిలాల్,కిషన్,బామన్,బొడ్డు వెంకన్న, లూనావత్ వెంకన్న,సావిత్రి,ఏవో వీరాసింగ్,సొసైటీ సిబ్బంది నరేష్,గణేష్,చారి, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్యా బోధన కేవలం ప్రభుత్వ బడిలోనే లభిస్తుంది



### కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దు

### ప్రభుత్వ బడిలో ఉచిత నాణ్యమైన విద్య రుచికరమైన మధ్యాహ్న భోజనం లభిస్తుంది

### పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఇంగ్లీష్ మీడియం బోధన

### ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత, వీరగోని రమేష్

దేవరుప్పుల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని మాధాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాల్సిందిగా కోరుతూ గ్రామంలో బడిబాట ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి, అక్కడ ఉన్న ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నల్ల లలిత మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు, ఉన్నత విద్యావంతులైన, సుశిక్షితులైన ఉపాధ్యాయులున్నారని, ఇంగ్లీషు మీడియంలో చక్కని బోధనను అందిస్తూ, కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా ఈ సంవత్సరం తమ విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారని, తమ బడిలో చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు, విలువలతో కూడిన సహపాఠ్యాంశాలు, జీవన నైపుణ్యాలు బోధిస్తున్నామని, ఈ సమాజానికి ఉన్నత సేవలందించే పౌరులను అందించే ఆచరణాత్మక విద్యా బోధన కేవలం ప్రభుత్వ బడిలోనే తామందిస్తున్నామని, ప్రతి నెలా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యాల సాధనను ప్రదర్శింపజేస్తామని తెలియజేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కంప్యూటర్ల ద్వారా ఉన్నత సాంకేతిక ఉపకరణాలను ఉపయోగిస్తూ పిల్లలకు చక్కగా అర్థమయ్యే రీతిలో ఇంగ్లీషు మీడియంలో బోధన చేస్తున్నామని పాఠశాలలో అందరూ ఉన్నత విద్యావంతులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులున్నారని వారి కృషి ఫలితంగా గణితం, జీవశాస్త్ర, సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పోటీల్లో తమ విద్యార్థులు గుర్రం దీక్షిత, దొంతిక శృతి, లకావత్ జశ్వంత్ లు రాష్ట్ర స్థాయి బహుమతులను పొందారని, ఏ ప్రైవేటు పాఠశాలలో లేని గ్రంథాలయం, ప్రయోగశాల, కంప్యూటర్ లు ఉన్నాయని, తల్లిదండ్రులు ఏ శిక్షణ, ప్రమాణాలు లేని ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని, మన ప్రభుత్వ బడిలో ఉచిత నాణ్యమైన విద్యతో పాటు, రుచికరమైన ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, సురక్షితమైన ఉచిత మినరల్ త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, గౌరిశెట్టి మాధవి, రాయబారపు అశోక్, బైరి అశోక్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాపర్తి సూర్జిత్, లావుడ్య జీవన్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తాము పనిచేసే చోటుకు రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చదివిస్తామని, మన ఊరి బడిలో చదువుతున్న విద్యార్థులు చక్కని ప్రతిభ ప్రదర్శించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రమకు దక్కిన గౌరవం





గూడూరు ఏప్రిల్ 17 మేజర్ న్యూస్( సూర్య) : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి తమకు అప్పజెప్పిన ప్రత్యేక విధులను చాక చక్యంగా నిర్వర్తించి మర్డర్ చేసిన నిందితులను పట్టుకున్నందుకు ఈ అవార్డు దక్కిందని సీఐ సూర్యప్రకాష్ తెలిపారు గురువారం మహబూబాద్ ఎస్పీ సుధీర్ రామ్ నాథన్ కేకన్ చేతుల మీదుగా విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ వార్డును అందజేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మహబూబాబాద్ రూరల్ పరిధిలో జరిగిన ఒక మర్డర్ కేసును చేదించడం కోసం ఎస్పీ రామ్నాథ్ కేకన్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా బృందంలో గూడూరు సిఐ సూర్యప్రకాష్ ఎస్సై గిరి గిరిధర్ రెడ్డి లు ఉండగా వారు చాకచక్యంగా వ్యవహరించి వారం రోజుల్లోనే కేసును చేదించి నిందితులను పట్టుకున్నారని గూడూరు ఎస్సై సూర్య ప్రకాష్ సిఐ గిరిధర్ రెడ్డిలను ఎస్పి రామ్నాథ్ కెకన్ సన్మానించారని వారు అన్నారు.

## రజతోత్సవ సభకు తరలిరావాలి

## మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



ఎల్కతుర్తి, (భీమదేవరపల్లి) ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య):ఈనెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ తో కలిసి సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పార్కింగ్, రూట్ మ్యాప్ తదితర విషయాలపై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనకు ఏడాదిన్నరలోనే ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మా వెల్లంపల్లి చెరువులో మట్టి తీస్తే ఊరుకోం..!







### గ్రామానికి మట్టి వాడుకోనప్పుడు కాంట్రాక్టర్ కు మట్టి ఎందుకు ఇస్తాం..
### అధికార పార్టీ అండ తో మట్టి తీస్తే అధికార పార్టీ నాయకులను తరిమికొడదాం..
### రోడ్డుపై జెసిపి ముందు గ్రామ అన్నదాతలు ధర్నా..!

పరకాల రూరల్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోని వంకాయ కుంట చెరువులో కొందరు అధికార పార్టీ బడా బాబుల అండదండలతో బడా కాంట్రాక్టర్లు మట్టి తీసి హనుమకొండ నుండి ఎర్ర గట్టు గుట్ట నుండి వచ్చే రహదారికి మట్టి పోయడానికి చెరువులో అక్రమంగా అధికార పార్టీ నాయకులు అండదండలతో మట్టి తీసి జేబులు నింపుకోవాలని చేస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు యువత గ్రామ శివారులోని వంకాయ కుంట చెరువు వద్ద జెసిబి వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. మా చెరువులో మట్టి తీస్తే ఊరుకునేది లేదు అంటూ మా చెరువులో మట్టి తీస్తే తరిమి తరిమి కొడదామంటూ అన్నారు. గ్రామంలో ఎవరికైనా అవసర నిమిత్తం కొత్త నివాసం ఏర్పాటు చేసుకుంటే ఇంటి అవసర నిమిత్తం మొరం తీసుకోవాలంటే ఇరిగేషన్ అధికారులు ఎలాంటి పర్మిషన్ ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటీవల నెల రోజుల క్రితం పెండ్యాల తిరుపతి అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం 45 టిప్పుల మొరం కావాలని పర్మిషన్ కోసం ఇరిగేషన్ అధికారులను వేడుకోగా చెరువులో మట్టి తీయడానికి పర్మిషన్ లేదు అని ససేమిరా అంటూ మొహం తిప్పుకున్నారని అన్నారు. నెలరోజులు గడవక ముందుకే అధికార పార్టీ నాయకులు అండదండలతో చెరువులో మట్టి తీసి రోడ్డుకు ఇరువైపులా పోయడానికి చెరువు వద్దకు పెద్ద పెద్ద వాహనాలతో రావడం చాలా అవమాననీయకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గంట సమ్మిరెడ్డి మోడీ తిరుపతి రవీందర్ కీతపాక రవి మచ్చ సురేష్ మచ్చ రాజయ్య నేతాని విజయేందర్ రెడ్డి మచ్చ విజేందర్ లింగయ్య నాగరాజు బుచ్చిరెడ్డి పెండాల రాము పెండాల మహేందర్ మధుకర్ బర్గల రాజేందర్ పెండెల రాజు చందు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ మాస పక్షం.





పరకాల రూరల్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: పరకాల మండలం ఐసిడిఎస్ నాగారం సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ మాస పక్షం వెంకటాపూర్ హై బోత్ పల్లి అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెక్టార్ సూపర్వైజర్ రాణి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పోషణ ప్రతిజ్ఞ ,పోషకాహార అవగాహన ర్యాలీ మరియు లోప పోషణ ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ద్వారా అందిస్తున్న పర్యవేక్షణతో కూడిన అనుబంధాహార కార్యక్రమం గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా బరువు, ఎత్తు జబ్బ చుట్టుకొలత చూసి పిల్లల యొక్క ఆరోగ్య స్థాయిని తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, లక్ష్మి ,కవిత ,సవిత, అన్నపూర్ణ, స్పంద,న కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గూడూరులో ధనరాజ్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు

గూడూరు ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండల కేంద్రంలో ఈనెల 23వ బుధవారం నుండి ధనరాజ్ స్మారక జిల్లా స్థాయి కార్క్ బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ రమేష్ నాయక్ అన్నారు గురువారం రోజున ఈ క్రీడలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకోనున్నాయని దేశాన్ని ఐక్యతగా ఉంచేందుకు క్రీడలు తమ వంతు పాత్ర పోషిస్తున్నాయని నేటి యువకులు చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో ప్రయాణించడానికి క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని యువకులలో ప్రతిభను వెలికి తీయడం కోసమే మా కుమారుడు ధన్ రాజ్ స్మారక గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం




జరుగుతుందని ఆసక్తి గలవారు 1500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి క్రీడల్లో పాల్గొనాలని ఆయన అన్నారు.

## అంబేద్కర్ కూడలిగా అభివృద్ధి చేయాలి
## బిజెపి మండలాధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిగా అభివృద్ధి చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ముల్కనూర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఎల్కతుర్తి మండలంలో చేపట్టిన కూడలి అభివృద్ధి లాగానే, ముల్కనూర్ అంబేద్కర్ కూడలి ని అభివృద్ధి చేయాలని అన్నారు. కుడా నుంచి ముల్కనూర్ జంక్షన్ కు నిధులు మంజూరు చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అంబేద్కర్ కూడలిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. మండలంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన చెందుతున్నారని, అంబేద్కర్ తరలింపు పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను అనేకసార్లు కలిసి విన్నవించిన, దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మండలంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ తరలింపు పై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు బైరి సదానందం, బొజ్జ పూరి పృథ్వీరాజ్, అలుగు భాస్కర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
## పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్



పాలకుర్తి ఏప్రిల్ 17మేజర్ న్యూస్ (సూర్య)రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్అన్నారు.గురువారంపాలకుర్తి మండలం మైలారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి లతో కలిసిఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుంది.ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల – దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని ఆమె సూచించారు.రైతులకు ధాన్యా కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,సేవాదళ్ రాష్ట కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ యాకాంతరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ సలీం, గోనె మహేందర్ రెడ్డి నలమస రమేష్, సోమ శ్రీకాంత్,లోనే శ్రీనివాస్, డైరెక్టర్ వాసు నాయక్,కిషన్ నాయక్,లాల్ సింగ్,పాటిల్ నాయక్, సంజీవ నాయక్ ,మరియు రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నడికుడలో ఎమ్మెల్యే రేవూరి సుడిగాలి పర్యటన





పరకాల రూరల్ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: వాన బీభత్సం సృష్టించడంతో పరకాల రూరల్ మరియు నడికుడ మండలంలోని పలు గ్రామాలలో వరి పంటలు మరియు మొక్కజొన్న పంటలు అదేవిధంగా ఇంటి పైకప్పులు నీలమట్టం కావడంతో సమాచారం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం తెల్లవారుజాము నుండే నడి కూడ మండలం కంట త్మకూర్ గ్రామం మరియు నర్సక్కపల్లి పరకాల మండలం లక్ష్మీపురం గ్రామాలలో పర్యటిస్తూ పంట నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వం ఆదుకుంటుందని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు అదేవిధంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లలో ఫస్ట్ విడతలో వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తడిసిన వరి ధాన్యాన్ని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తెలిసిన వారి ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి





నడి కూడ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం రాయపర్తి దుర్గభవాని గ్రామైక్య సంఘం, ముస్తాలపల్లి మారుతి గ్రామైక్య సంఘం,రామకృష్ణాపూర్ మహేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ గౌడ్ ఏపీఎం రమాదేవి హాజరై ధాన్యం కొనుగోలుకేంద్రాలనుప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఐకేపీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లకు ధాన్యాన్ని తరలించి,ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.దీనివల్ల 500 రూపాయల బోనస్ కూడా రైతులకు చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమం లో ఏపిఎం రమాదేవి,కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, మలక్కపేట ఆంజనేయస్వామి ఆలయం చైర్మన్ అంబీరు మహేందర్ , పర్నెం మల్లారెడ్డి,సిసి కుమారస్వామి, మహిళా సంఘం సభ్యులు కావ్య, లక్ష్మి, ప్రియాంక,రాణి,సుగుణ,చందన,ఎరుకల భారతి,పొన్నాల సునీత,యారా రజిత,పెల్లి పద్మ, ఎరుకల సుకపాల,సిసి రాజు,రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్స్ గా మార్చాలి



## డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 17(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రవీందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్స్ గా మార్చి, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. సాయంకాలంలో స్నాక్స్, పాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఉద్యోగులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నవీన్ కుమార్, కౌన్సిలర్లు కిషన్, చిరంజీవి, ప్రేమ్ కుమార్, స్వప్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.